క్లుప్తంగా

వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

- కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్



నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతున్న కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

ఒంగోలు టౌన్: పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సూచించారు. రాష్ట్రంలోని నైపుణ్య శిక్షణా కేంద్రాలను విశాఖ పట్టణంలోని వైజాగ్ కన్వెన్షన్ సెంటర్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మంగళవారం పర్చువల్‌గా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఒంగోలు ప్రభుత్వ బాలుర, బాలికల ఐటీఐ కళాశాలల ప్రాంగాణంలో నిర్మించిన నైపుణ్య అభివృద్ధి శిక్షణా కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగ యువత శిక్షణ ద్వారా నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాలంతో పాటు పరిగెట్టిన వారే విజయం సాధిస్తారని అన్నారు. కార్యక్రమంలో నైపుణ్య అభివృద్ధి సంస్థ ఏడీ ఎస్‌డీఈ ఎం. శ్రీను, హెచ్‌ఆర్ ఎంబిఎస్ ఇ. శ్రీనివాసచారి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ షేక్ బాష, నాన్ టెక్నికల్ ఆఫీసర్ సాయి ప్రణీత, కో ఆర్డినేటర్లు అనూష, విద్యా సాగర్, రెహమాన్, రమేష్, ప్రభుత్వ బాలుర ఐటీఐ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, బాలికల ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరదేవి తదితరులు పాల్గొన్నారు.

షాదీఖానాపై పచ్చ విషం

- దివంగత వైఎస్సార్ హయాంలో ఒంగోలుకు షాదీఖానా మంజూరు
- రూ.75 లక్షలు మంజూరు చేసి పనులు ప్రారంభించిన వైనం
- టీడీపీ జమానాలో విదిల్చింది రూ.1.50 కోట్లు
- మొత్తం నిర్మాణ వ్యయం రూ.5.94 కోట్లు
- వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో చేసిన ఖర్చు రూ.3.69 కోట్లు
- ఆంధ్రజ్యోతి అడ్డగోలు రాతలపై ముస్లిం మైనారిటీల ఆగ్రహం



సాక్షి ప్రతినిధి, ఒంగోలు: ఒంగోలు షాదీఖానాపై టీడీపీ తోక పత్రిక విషం కక్కింది. ఒంగోలు నగరంలోని కొత్త కూరగాయల మార్కెట్ వద్ద అసంపూర్తిగా నిలిచిన షాదీఖానాను మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి గత నాలుగేళ్ల పదినెలల్లో రూ.3.69 కోట్లు వెచ్చించి పూర్తి చేశారు. టీడీపీ హయాంలో ప్రారంభించిన దాన్ని మళ్లీ.. మళ్లీ ప్రారంభిస్తున్నారంటూ తోక పత్రిక మంగళవారం అసత్య కథనాన్ని వండివార్చింది. వాస్తవానికి గత టీడీపీ ప్రభుత్వంలో ముస్లింలను మభ్యపెట్టేందుకు మొండి గోడలతో ఉన్న షాదీఖానాకు దామచర్ల జనార్దన్ రిబ్బన్ కత్తిరించి దూప్ షో చేశారు. దానిని పట్టుకుని అడ్డగోలుగా కథనం ప్రచురించిన తోక పత్రికను ముస్లింలు ఈసడించుకుంటున్నారు.

ఇవిగో వాస్తవాలు..

– నగరంలోని 24వ డివిజన్ కొత్త కూరగాయల మార్కెట్ వద్ద షాదీఖానా నిర్మాణానికి 2004లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎకరం స్థలం కేటాయించారు. భవనం నిర్మాణం కోసం రూ.75 లక్షలు మంజూరు చేశారు. అప్పట్లో స్థలం బాగు చేసి, పునాది నిర్మించి, పిల్లర్లపై శ్లాబు వేశారు.

– వైఎస్సార్ అకాల మరణం తర్వాత రాజకీయ పరిణామాలు అందరికీ తెలిసినవే. కాంగ్రెస్‌లో ఇద్దరు ముఖ్యమంత్రులు మారడం, బాలినేని శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌ను వీడి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించిన వైఎస్సార్‌సీపీలోకి వెళ్లడం అందరికీ తెలిసిందే.

– ఆ తరువాత 2014–19 మధ్యలో టీడీపీ జమానాలో రూ.1.50 కోట్లు అప్పటి ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మంజూరు చేయించారు. ఆ నిధులతో గ్రౌండ్ ఫ్లోర్ కూడా పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలేశారు.

– 2022–23లో న్యూ టాయ్‌లెట్స్, కిచెన్ బిల్డింగ్ వర్క్స్, విద్యుదీకరణ కోసం రూ.40 లక్షలను ఒంగోలు నగర పాలక సంస్థ జనరల్ ఫండ్ నుంచి బాలినేని ఇప్పించారు.

– 2022–23లో షాదీఖానా భవనం బయట ఓపెన్ కిచెన్, సర్వీసు రూమ్, పార్కింగ్ టైల్స్ కోసం ఒంగోలు నగర పాలక సంస్థ జనరల్ ఫండ్ నుంచి రూ.40 లక్షలు బాలినేని ఇప్పించారు.

– 2023–24లో భవనం బయట పాత్ వేస్, హ్యాండ్ వాష్ బేసిన్లు, పెయింటింగ్, హ్యాండ్ రెయిలింగ్ నిర్మాణానికి జనరల్ ఫండ్స్ నుంచి మరో రూ.80 లక్షలు ఇప్పించారు.

– గ్రౌండ్ ఫ్లోర్ పూర్తి కావడానికి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి ఐదోసారి ఎమ్మెల్యే అయిన తరువాత రూ.1.60 కోట్లు ఇప్పించారు.

– మొదటి అంతస్తు కోసం 2022–23 సాధారణ నిధుల నుంచి మళ్లీ రూ.68.60 లక్షలు మంజూరు చేయించారు.

– తిరిగి 2023–24 జనరల్ ఫండ్ నుంచి హెడ్ రూమ్, వాటర్ ట్యాంకర్ కోసం రూ.10 లక్షలు మంజూరు చేయించారు.

– 2023–24లో ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ మిగిలిపోయిన పనులు పూర్తి చేయడానికి జనరల్ ఫండ్ నుంచి రూ.40 లక్షలు మంజూరు చేయించారు.

– మళ్లీ 2023–24 సంవత్సరంలో జనరల్ ఫండ్ నుంచి సీలింగ్, ప్లాస్టరింగ్, ఎక్స్‌టర్నల్, ఇంటర్నల్ ప్లాస్టరింగ్, తలుపులు, కిటికీల కోసం రూ. 40 లక్షలు మంజూరు చేయించారు.

– 2023–24లో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఎంపీ ల్యాండ్ నుంచి రూ.50 లక్షలు విడుదల చేయడంతో పాత్‌వేస్, హ్యాండ్ వాష్ స్ట్రిప్స్, పెయింటింగ్, హ్యాండ్ రెయిలింగ్ కోసం ఖర్చు చేశారు.

ఈ నిజాలను మరుగుపరిచిన తోక పత్రిక.. దామచర్ల చేసిన డ్రామాను అడ్డగోలుగా అక్షరబద్ధం చేసిన తీరును ముస్లిం మైనారిటీలు తూర్పారపడుతున్నారు.

కొనుగోలు కేంద్రాలతో రైతులకు లబ్ధి



పామూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్, ఏజీఎం

పామూరు: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లబ్ధి చేకూర్చేందుకే కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తోందని పీఏసీఎస్ చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, పీడీసీసీ బ్యాంక్ ఏజీఎం షేక్.సుభాని అన్నారు. మండలంలోని వగ్గంపల్లె ఆర్బీకే కేంద్రంలో మంగళవారం కందుల కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు, దళారీల నుంచి రైతులకు మేలు చేకూర్చేందుకు ప్రభుత్వం మార్కెట్ ధరలు క్వింటా రూ.9470 కందులను కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. వగ్గంపల్లె, వెస్ట్ కట్టకిందపల్లె ఆర్బీకేల పరిధిలో కంది అధికంగా సాగుచేసినట్లు వచ్చిన సమాచారం మేరకు కలెక్టర్, డీసీఓ ఆదేశాల మేరకు సివిల్ సప్లయిస్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా, కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఎంపీటీసీ రెక్కల అనితారెడ్డి, పీడీసీసీ బ్యాంకు మేనేజర్ గంటా శ్రీకాంత్ రెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, మేనేజర్ ఎన్ శేషిరెడ్డి, జె.గోవిందయ్య, సలీం, వీఏఏలు పాల్గొన్నారు.

పీసీపల్లి: కందుల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకుడు ఈవీ రమణ తెలిపారు. పెదఅలవలపాడు ఆర్‌బీకే పరిధిలో ఏర్పాటు చేసిన కంది కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. వ్యవసాయాధికారి వెంకట స్వామి, పీఏసీఎస్ సీఈఓ బాషా, వీఏఏబీ చైర్మన్ నారాయణ ఉన్నారు.

మహిళలకు చీరల పంపిణీ



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న యాదాల సాయి, ఆలయ చైర్మన్ వెంకటసుబ్బయ్య

పామూరు: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పోస్టాఫీస్ వద్ద ఉన్న సాయిబాబా ఆలయంలో మంగళవారం పేద మహిళలకు ఆలయ చైర్మన్ పబ్బతి వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యూత్ మండల అధ్యక్షుడు, స్థానిక ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయికిరణ్ చేతులమీదుగా చైర్మన్ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఆలయంలో అర్చకులు దర్భా వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు.

వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు



విష్ణుమూర్తి స్వామి రథోత్సవం

సీఎస్‌పురం(పామూరు): మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం వేదపారాయణం, ఆంజనేయ హోమాలు, లఘు పూర్ణాహుతి నిర్వహించారు. సాయంత్రం వేదపారాయణం, దీక్షా హోమాలు, రాత్రికి నారాయణస్వామి ఉత్సవమూర్తికి పల్లకిసేవ, శ్రీదేవి, భూదేవి సమేత మహావిష్ణు మూర్తిస్వామికి హనుమంత వాహనంపై గ్రామోత్సవం సాగింది. దేవస్థాన వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ఈఓ నరసింహబాబు, వెంకట్రావు, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

జగనన్న పాలన దేశానికే ఆదర్శం

- కనిగిరి కొండపై మళ్లీ వైఎస్సార్ సీపీ జెండా ఎగరేద్దాం
- సిద్ధం సభను జయప్రదం చేయాలి
- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్



మాట్లాడుతున్న కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్

పామూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్ అధ్యక్షతన మంగళవారం పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి నవరత్నాల పథకాలతో రూ.లక్షల్లో లబ్ధి చేకూరిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కనిగిరి కొండపై మళ్లీ వైఎస్సార్ సీపీ ఎగరవేద్దామని పిలుపునిచ్చారు. కనిగిరిలో భారీ మెజారిటీతో మళ్లీ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ మాదిరిగా నాయకులు, కార్యకర్తలు వేరు కాదని వైఎస్సార్ సీపీలో ప్రతి కార్యకర్త తాను ఒక నాయకుడేనని గర్వంగా చెప్పుకుంటారన్నారు.

సిద్ధం సభను విజయవంతం చేయండి

బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద ఈ నెల 10వ తేదీన నిర్వహించే సిద్ధం సభను విజయవంతం చేయాలని దద్దాల నారాయణయాదవ్, చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. గ్రామ, మండల స్థాయి నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ ప్రజాప్రతినిదులు, ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సిద్ధం సభ విజయవంతం చేసి ఎన్నికల శంఖారావం పూరిద్దామన్నారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, వెలిగండ్ల జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, ఎం గోపాల్‌రెడ్డి, కె.వెంకటరత్నం, రైతుసంఘం అధ్యక్షుడు కందుల శ్రీనివాసరెడ్డి, ఎం అనంతరెడ్డి, పోలినేని శ్రీను, జె.గోవిందయ్య, కె.రవికిరణ్‌శర్మ, చల్లా సుబ్బారావు, ఇర్రి క్రిష్టారెడ్డి, ఎస్.మాల్యాద్రి, జి.కొండారెడ్డి, కొత్తూరి రవి, మలినేని శ్రీను, సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, ఎం మధు, కె.రామసుబ్బారెడ్డి, పాలేటి ప్రేమ్, పద్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభను విజయవంతం చేయండి



వెలిగండ్లలో దద్దాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్న చింతలచెర్వు సత్యనారాయణరెడ్డి

వెలిగండ్ల: బాపట్ల జిల్లా మేదరమెట్లలో ఈనెల 10న నిర్వహించనున్న సిద్ధం సభను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మెన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో సిద్ధం సభకు హాజరుకావాలన్నారు. జెడ్పీటీసీ సంఘం జిల్లా అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామన తిరుపతిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కాకర్ల వెంకటేశ్వర్లు, నాయకులు కటికల వెంకటరత్నం, వై నాగూర్‌యాదవ్, చిలకల నారాయణరెడ్డి, చెన్నకేశవులు, రామన బాస్కర్‌రెడ్డి , సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న దద్దాల, చింతలచెరువు

హనుమంతునిపాడు: మండల పరిధి వెంకగపల్లి ఎస్సీ కాలనీకి చెందిన కూడలి కుమారికి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి దద్దాలనారాయణ యాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి చేతుల మీదుగా రూ.లక్ష సీఎం రిలీఫ్ ఫండ్ అందజేశారు. మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, మండల మహిళా సంఘ అధ్యక్షురాలు కాస్తాల బేబి, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, ఎంపీటీసీ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రామలగోపాలపురం గ్రామానికి చెందిన బొబ్బా నాగమల్లేశ్వరికి రూ.1.40 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి అందజేశారు. జెడ్పీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామన తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారంలో దద్దాల మంజు భార్గవి, పార్టీ శ్రేణులు

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి మంజు భార్గవి ఆధ్వర్యంలో స్థానిక 18వ వార్డులో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులిశాంతి గోవర్దన్‌ల ఆధ్వర్యంలో ప్రచారం సాగింది. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరిత ప్రసాద్‌రెడ్డి , వైస్ చైర్మన్లు, పులిశాంతి, ఆర్ మాణిక్యరావు, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, పండ్ల ఖాదర్, తమ్మినేని సుజాత, చింతం శ్రీను, ఎస్కే ఖాజా, లింకన్, చెంచులు, సిరువ గోవర్ధన్‌రెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, కౌన్సిలర్లు ప్రచారంలో పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

కనిగిరి రూరల్: మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాధికారత సెల్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చైర్మన్ గఫార్ మాట్లాడుతూ మహిళల హక్కులు, సమాజంలో మహిళల పాత్ర తదితర అంశాల గురించి వివరించారు. సీడీపీఓ సరోజని మాట్లాడుతూ లింగ సమానత్వం, సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలిపారు. సూపర్‌వైజర్లు, అధ్యాపకులు పార్వతి, పద్మజ, జరినా బేగం పాల్గొన్నారు.

కొండపిలో నూరు శాతం పల్స్ పోలియో

కొండపి(మర్రిపూడి): కొండపి మండల పరిధిలో ఐదేళ్లలోపు చిన్నారులు 3748 మంది కాగా అందరికీ పోలియో చుక్కలు వేయడం మంగళవారంతో పూర్తయిందని పెట్లూరు పీహెచ్‌సీ డాక్టర్ పి.అనూష తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. మైగ్రేషన్‌పై వచ్చిన చిన్నారులకు కూడా పోలియో చుక్కలు వేశామన్నారు. ఇలవరలో ఇంటింటి సర్వేను డాక్టర్ అనూష పర్యవేక్షించారు. ఎంపీహెచ్‌ఏ కాంతారావు, ఏఎన్‌ఎం సుబ్బరావమ్మ, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు పొగాకు వేలం ప్రారంభం

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో బుధవారం నుంచి కొనుగోళ్లు ప్రారంభిస్తున్నట్లు నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. తొలిరోజు చింతలపాలెం క్లస్టర్ గ్రామాలైన చింతలపాలెం, దావగడూరుకు చెందిన రైతులు 18 బేళ్లు విక్రయించేందుకు అనుమతించినట్లు తెలిపారు. ఈ సీజన్లో వేలం కేంద్రం పరిధిలోని 27 గ్రామాలను 12 క్లస్టర్లుగా విభజించినట్లు చెప్పారు. శీతల గిడ్డంగుల్లో పొగాకు నిల్వ ఉంచే రైతులు ముందుగా బోర్డు అనుమతి తీసుకోవాలని సూచించారు.

బీసీలకు జగనన్న సముచిత స్థానం



బుర్రా మధుసూదన్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ కోటేశ్వరమ్మ

టంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు సముచిత స్థానం కల్పించారనేందుకు నిదర్శనం కందుకూరు నియోజకవర్గానికి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జిగా బుర్రా మదుసూదన్ యాదవ్‌ను నియమించడమేనని టంగుటూరు ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ అన్నారు. టంగుటూరు మండలం శివపురం గ్రామానికి చెందిన బుర్రా మదుసూదన్ యాదవ్‌ను ఎంపీపీ కందుకూరులో మంగళవారం మర్యాదపూర్వకంగా కుటుంబ సమేతంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మా మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు అత్యధిక ధర రూ.230

కొండపి(మర్రిపూడి): కొండపి పొగాకు వేలం కేంద్రానికి ఆరో రోజు మంగళవారం కొండపి, మర్రిపూడి మండలాల్లోని ధర్మవరం, కోయవారిపాలెం, ముక్కోడిపాలెం, వెంకట కృష్ణాపురం, తాటాకులపాలెం గ్రామాల రైతులు 356 బేళ్లు తీసుకురాగా 355 కొనుగోలయ్యాయి. పొగాకు అత్యధిక ధర కేజీ రూ.230 పలికిందని వేలం నిర్వహణాధికారి సునీల్‌కుమార్ తెలిపారు.

నేడు మండల సమావేశం

హనుమంతునిపాడు: మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కె.లలిత ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ గాయం సావిత్రి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సమావేశం జరుగుతుందన్నారు. సమావేశానికి ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచులు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

నేడు సచివాలయ సముదాయం ప్రారంభం

టంగుటూరు: మండలంలోని పొందూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, గ్రామ ఆరోగ్య కేంద్రం భవనాల సముదాయాన్ని బుధవారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పురపాక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ

హనుమంతునిపాడు: స్థానిక పీహెచ్‌సీ సెంటర్‌ని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సుజనా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత రికార్డులు, ఆపరేషన్ థియేటర్, మందులు, ల్యాబ్‌ను పరిశీలించారు. పల్స్ పోలియో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆస్పత్రి 24 గంటలు పనిచేయాలన్నారు. ఆమె వెంట కనిగిరి డివిజన్ డీబీ యూనిట్ సూపర్‌వైజర్ బాబురావు. సీహెచ్‌ఓ చెన్నయ్య పాల్గొన్నారు.

కొండపిని జగనన్నకు కానుకగా ఇద్దాం



సింగరాయకొండలో మంత్రి సురేష్‌కు మద్దతు తెలుపుతున్న పాస్టర్లు



వావిలేటిపాడులో ప్రార్థనలు

జరుగుమల్లి: కొండపి నియోజకవర్గంలో పాస్టర్లు అందరూ శక్తి వంచన లేకుండా పని చేసి రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్‌ను గెలిపించి, కొండపిని జగనన్నకు కానుకగా ఇద్దామని పాస్టర్ల సంఘ నాయకుడు ఇండ్లా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. కొండపి నియోజకవర్గ పాస్టర్ల కమిటీ నాయకత్వంలో సింగరాయకొండలోని ఎలమందారెడ్డి నగర్‌లో పెనియేల్ ప్రార్థనా మందిరంలో సమావేశం మంగళవారం నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మంత్రి ఆదిమూలపు సురేష్‌కు తమ సంపూర్ణ మద్దతు తెలియజేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశంలో 300 మంది పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు. పాస్టర్ ఎం.అశోక్ నాయకత్వంలో ఆశీర్వాదం ఇచ్చారు.

భారీ మెజారిటీతో మంత్రి సురేష్‌ను గెలిపించాలి

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మంత్రి సురేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని జరుగుమల్లి మండలంలోని వావిలేటిపాడు ఏసన్న ప్రార్థనా మందిరంలో నిర్వాహకురాలు జ్యోతమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కొండపి నియోజకవర్గ పాస్టర్స్ కమిటీ ప్రతినిధులు అశోక్, కోటేశ్వరరావు, సంఘ పెద్దలు, విశ్వాసులు భారీగా పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల వాడకానికి ప్రాధాన్యమివ్వాలి

సీఎస్‌పురం(పామూరు): రైతులు ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ ఎరువుల వాడకానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ప్రకృతి వ్యవసాయ అధికారి ఖాసీం అన్నారు. స్థానిక వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయ సమావేశ హాలులో మంగళవారం ఏపీఎం గంటా విద్యాసాగర్ అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ ఎరువుల వాడకం, ఆవశ్యకత, లాభాలపై గ్రామ సమైఖ్య సంఘాల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ ఎరువుల వాడకం వల్ల వ్యవసాయంలో వచ్చే పంటల్లో మంచి పోషక విలువలతో కూడిన ఆహారం ఉత్పత్తి అవుతుందని, తద్వారా పౌష్టికాహారం తినడం ద్వారా ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. వీఏఏ రామశారద, సీసీలు మస్తాన్‌రెడ్డి, నారాయణమ్మ, కాశయ్య, వీఏహెచ్, మహిళాసంఘం సభ్యులు పాల్గొన్నారు.


జననేత జగనన్నకు స్వాగతం - సుస్వాగతం
27 సంవత్సరాలుగా పశ్చిమ ప్రకాశం ప్రజల నిరీక్షణ ఫలించిన రోజు ఇది...
తండ్రి రాజశేఖరుని సంకల్పాన్ని నెరవేర్చిన తనయుడుగా జగనన్న
చరిత్రలో నిలిచిపోయే రోజు ఇది...
తండ్రి రాజన్న ఆశయసాధనలో సఫలమై.. ప్రజల కష్టాలు, కన్నీటి విలువ
తెలిసిన జనహృదయ నేత. ప్రజల కోసం ఎంతటి అసాధ్యమైన పనినైనా
సుసాధ్యం చేసి అపర భగీరథునిగా నిలిచి ఇచ్చిన మాటకోసం ఎంతటి
దూరమైనా వెళ్లి, చెప్పాడంటే చేస్తాడంతే అని ప్రజల గుండెల్లో పదిలమైన
నమ్మకాన్ని కూడగట్టుకున్న నాయకుడు... ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న
పశ్చిమ ప్రకాశం ప్రజల కలలు సాకారం చేస్తూ పూల సుబ్బయ్య వెలిగొండ
ప్రాజెక్ట్‌ను నేడు జాతికి అంకితం చేసేందుకు విచ్చేస్తున్న మా ప్రియతమ నేత,
ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్ తరాలకు నమ్మకంగా నిలిచిన నాయకుడు,
ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి
స్వాగతం.. సుస్వాగతం...
జయహో జగనన్న... విజయీభవ...
డా॥ ఆదిమూలపు సురేష్
రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు
కొండపి నియోజకవర్గ సమన్వయకర్త